TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 50 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.13.09.2025 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## గోదావరి తీరప్రాంతాల్లో పుష్కర ఏర్పాట్లు చేయండి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: గోదావరి తీరప్రాంతాల్లో పుష్కరాల ఏర్పాట్లను శాశ్వత ప్రాతిపదికగా చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారుల్ని ఆదేశించారు. ఏకకాలంలో రెండులక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించేలా ఏర్పాట్లు ఉండాలని చెప్పారు. 2027 జులై 23వ తేదీ నుంచి గోదావరి పుష్కరాలు ప్రారంభమవుతాయనీ, ఇప్పటి నుంచి 22 నెలల వ్యవధి ఉన్నందున శాశ్వత మౌలిక వసతులు, అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లు, ముందస్తు సన్నాహకాలపై శుక్రవారంనాడిక్కడి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు, ధార్మిక సలహాదారు గోవిందహరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుష్కరాల ప్రణాళికల్ని అధికారులు సీఎంకు వివరించారు. మహారాష్ట్ర నుంచి తెలంగాణలో ప్రవేశించే గోదావరి నదికి రాష్ట్రంలో 560 కిలోమీటర్ల తీర ప్రాంతముందని తెలిపారు. దాదాపు 74 చోట్ల పుష్కర ఘాట్లను ఏర్పాటు చేయాల్సిన అవసరముంటుందని అధికారులు ముఖ్యమం త్రికి వివరించారు. ఈసందర్భంగా సీఎం మాట్లాడుతూ గోదావరి తీరం వెంట ఏకకాలంలో రెండు లక్షల మంది పుణ్యస్నానాలు ఆచరించేలా ఘాట్ల నిర్మాణాలు శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలన్నారు. బాసర నుంచి భద్రాచలం వరకు ధర్మపురి, కాళేశ్వరం వంటి ప్రధాన ఆలయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. భక్తుల రద్దీని అంచనా వేసుకొని మౌలిక వసతులు కల్పించాలనీ, పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సదుపాయాలు కల్పించేలా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. యాత్రీకులకు ఎక్కడా ఎలాంటి అసౌకర్యాలు కలగడానికి వీల్లేదని, రోడ్ల నిర్మాణం మొదలు, ట్రాఫిక్ ఇబ్బందులు



లేకుండా చూడాలనీ, వాహనాల పార్కింగ్, తాగు నీరు, స్నానాల ఘాట్లు, వసతి సౌకర్యాలు ఉండేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. ఆలయ కమిటీలు, అధికారులతో చర్చించాలనీ, మహా కుంభమేళాతో పాటు గతంలో వివిధ రాష్ట్రాల్లో పుష్కరాలు, ఆలయాల అభివృద్ధి, భక్తులకు అవసరమైన సౌకర్యాల రూపకల్పనలో అనుభవం ఉన్న కన్సల్టెన్సీలను నియమించుకోవాలని చెప్పారు. గోదావరి తీరం వెంట ఉన్న అన్ని ఆలయాలనూ సందర్శించి వేర్వేరుగా ప్రాజెక్టు రిపోర్టులు సిద్ధం చేసుకోవాలన్నారు. పుష్కరాల ఏర్పాట్లకు కేంద్రం ప్రభుత్వ ప్రాయోజిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్, జల్‌జీవన్ మిషన్ సహా అందుబాటులో ఉన్న అన్ని కేంద్ర పథకాలనూ సమన్వయం చేసుకుంటూ, నిధుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పర్యాటక, నీటి పారుదల, దేవాదాయ శాఖలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

## రండి.. పెట్టుబడులు పెట్టండి




హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: హైదరాబాద్ మహానగరం ఐటీ నుంచి లైఫ్ సైన్సెస్ వరకు, అధునా తన తయారీ పరిశ్రమలతో ప్రపంచ పెట్టుబడులకు కేంద్రంగా మారిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీస్ (సీఐఐ) శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్ (సీఎఫ్‌వోలు) అవార్డుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన నైపుణ్యంతో కూడిన మానవ వనరులు, మంచి వాతావరణం, ఔటర్ రింగ్ రోడ్డు, గొప్ప ఎయిర్‌పోర్టు హైదరాబాద్ సొంతమని చెప్పారు. ఇక్కడ భాష సమస్య లేదని గుర్తు చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ, ట్రిబుల్ ఐటీతోపాటు పెద్ద సంఖ్యలో నైపుణ్యం కలిగిన ఇంజినీరింగ్ కళాశాలలు ఉన్నాయని వివరించారు. అందువల్ల తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు ఆయన పిలుపునిచ్చారు.

## 15 నుంచి ఇంజినీరింగ్ కాలేజీల నిరవధిక బంద్

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.పది వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఎడ్యుకేషన్ (ఎఫ్ఏటీహెచ్ఐ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఫీజు బకాయిలతో కాలేజీలను నడపలేమనీ, అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికి జీతాలు ఇవ్వలేక, అద్దెలు కట్టలేని పరిస్థితి ఉందని ప్రకటించింది. అందుకే ఈ నెల 15 నుంచి ఇంజినీరింగ్ సహా వృత్తి విద్యా కాలేజీలు నిరవధిక బంద్ చేపట్టనున్నట్టు స్పష్టం చేసింది. శుక్రవారం హైదరాబాద్‌లో ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టా రెడ్డిని ఎఫ్ఏటీహెచ్ఐ చైర్మెన్ నిమ్మటూరి రమేష్‌బాబు, సెక్రెటరీ జనరల్ రవికుమార్, కోశాధికారి కొడాలి కృష్ణా రావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ కె సునీల్‌కుమార్ కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం మీడియాతో రమేష్ బాబు, రవికుమార్ మాట్లాడుతూ ఆర్థిక శాఖ టోకెన్లు ఇచ్చిన నిధులు రూ.1,200 కోట్లు తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు బకాయిలను ఈనెలఖరులోగా చెల్లించాలని కోరారు. 2023-24 విద్యాసంవత్సరం నుంచి ఫీజు బకాయిలున్నాయని చెప్పారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో అధ్యాపకులు ప్రయివేటు, డీమ్డ్ విశ్వవిద్యాలయాలకు వెళ్లిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల ఉన్న అధ్యాపకులు, బోధనేతర సిబ్బందికీ జీతాలివ్వలేని పరిస్థితి ఉందన్నారు. దసరా పండుగ వస్తున్నదనీ, అప్పుడు కూడా జీతాలివ్వకపోతే ఎలా?అని ప్రశ్నించారు. జీతాలివ్వకుంటే కాలేజీలకు రాబోమంటూ అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది యాజ మాన్యాలకు తెలియజేస్తున్నారని అన్నారు. ప్రయివేటు ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొన్ని కాలేజీలు అద్దె కట్టలేని పరిస్థితిలో ఉన్నాయని వివ రించారు. ఇంకోవైపు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించలేకపోతున్నామన్నారు. అందుకే మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఈనెల 15 నుంచి రాష్ట్రంలోని ఇంజినీరింగ్, ఫార్మసీ, నర్సింగ్, ఆర్కిటెక్చర్, ఎంబీఏ, ఎంసీఏ, లా, బీఈడీ, పారామెడికల్ కాలేజీలు నిరవధిక బంద్ చేయాలని నిర్ణయించామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు వెయ్యి ఇంజినీరింగ్, వృత్తి విద్యా కాలేజీల్లో పది లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జోక్యం చేసుకుని ఈ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఏటీహెచ్ఐ ప్రతినిధులు అల్జాపూర్ శ్రీనివాస్, తుమ్మ జైపాల్‌రెడ్డి, ఎస్ పరమేశ్వర్‌రెడ్డి, రేపాక ప్రదీప్‌రెడ్డి, గుర్రం నాగయ్య, కె రామదాస్, ముద్దసాని రమేష్‌రెడ్డి, పుల్లా రమేష్‌బాబు, గోపగాని వెంకట నారాయణ, శ్రీనివాస్ ఆచార్య తాడూరి, సరస్వతీ రమేష్, కోదాడ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీలు బంద్ : సూర్యనారాయణరెడ్డి

అధ్యాపకులు, సిబ్బందికి జీతాలు చెల్లించలేక, అద్దెలు కట్టలేక ఈనెల 16 నుంచి రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ కాలేజీలను నిరవధిక బంద్ చేయాలని నిర్ణయించామని టీపీడీఎంఏ రాష్ట్ర అధ్యక్షులు సూర్యనారాయణరెడ్డి చెప్పారు. ఫీజు బకాయిలను ఈ ఏడాది మే 20లోపు విడుదల చేయిస్తామంటూ ఉన్నత విద్యామండలి చైర్మెన్ హామీ ఇవ్వడంతో విద్యార్థులకు ఇబ్బందులు కలగొద్దనే ఉద్దేశంతో తాము డిగ్రీ విద్యార్థుల పరీక్షలను నిర్వహించామని గుర్తు చేశారు. డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.2,500 కోట్ల వరకు ఫీజు బకాయిలున్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రయివేటు కాలేజీలను ప్రభుత్వం తీసుకుని నడపాలని కోరారు. తాము కాలేజీలను నడపలేని పరిస్థితిలో ఉన్నామని చెప్పారు. టీపీడీఎంఏ ప్రధాన కార్యదర్శి యాద రామకృష్ణ మాట్లాడుతూ విద్యావైద్య రంగాలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. 20 నెలలైనా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు.

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం : బాలకిష్టారెడ్డి

ఫీజు బకాయిలను విడుదల చేయాలని కోరుతూ ఈనెల 15 నుంచి ఇంజినీరింగ్ సహా వృత్తి కాలేజీలు, 16 నుంచి డిగ్రీ, పీజీ కాలేజీల నిరవధిక బంద్ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఉన్నత విద్యామండలి చైర్మెన్ వి బాలకిష్టారెడ్డి చెప్పారు. తనను కలిసిన విలేకర్లతో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఈ అంశాన్ని వివరిస్తామని అన్నారు. సమస్య పరిష్కారం కోసం తనవంతు ప్రయత్నం చేస్తానని చెప్పారు.

## గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం సమ్మక్క, సారలమ్మ ఆలయ ఆధునీకరణ



హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సమ్మక్క, సారలమ్మ దేవాలయాన్ని గిరిజన సంస్కృతి, సంప్రదాయాల ప్రకారం ఆధునీకరణను చేపడుతున్నామని ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆధునీకరణకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌పై శుక్రవారం హైదరాబాద్‌లో సచివాలయంలోని తన కార్యాలయంలో పంచాయితీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఎస్సీ అభివృద్ధి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరామ్ నాయక్‌తో కలిసి మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధునీకరణ పనులకు తుది ఆమోదం తెలిపిన తరువాత తక్షణమే పనులు ప్రారంభించి వంద రోజుల్లో పూర్తయ్యేలా కార్యాచరణ రూపొందించాలని అధికారులకు మంత్రులు సూచించారు. భక్తులకు మరింత సౌకర్యవంతంగా ఉండేలా చేపట్టే ఆధునీకరణ పనులు గిరిజనుల సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే మేడారం ఆలయాలకు సంబంధించిన మాస్టర్ ప్లాన్‌ను ముఖ్యమంత్రి పరిశీలించారని తెలిపారు. వచ్చే వారంలో సీఎం స్వయంగా క్షేత్రస్థాయి పరిశీలనకు వస్తున్నందున తగు ప్రణాళికలు, సమాచారంతో సిద్దంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాసరాజు, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యర్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఉప రాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్

న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: 17వ ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణ స్వీకారం చేశారు. శుక్రవారం నాడిక్కడ రాష్ట్రపతి భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాధాకృష్ణన్ చేత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ప్రధాని మోడీ, ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, పీయూశ్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్ సహా పలువురు కేంద్ర మంత్రులు, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా, ఎన్డీఏ కూటమికి చెందిన నేతలు, ఎంపీలు, పలు రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్



కోవింద్, మాజీ ఉప రాష్ట్రపతులు జగదీప్ ధన్కర్, వెంకయ్య నాయుడు, హమీద్ అన్సారీ కూడా హాజరయ్యారు. రాధాకృష్ణన్ గురువారం మహారాష్ట్ర గవర్నర్ పదవి నుంచి వైదొలిగిన విషయం తెలిసిందే. గుజరాత్ గవర్నర్ ఆచార్య దేవవ్రత్‌కు మహారాష్ట్ర గవర్నర్‌గా అదనపు బాధ్యతలు అప్పగించారు.

## సింగరేణి లాభాల్లో కార్మికులకు 35-శాతానికి పైగా వాటా ఇవ్వాలి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: సింగరేణి సంస్థ లాభాల్లో కార్మికులకు 35 శాతానికిపైగా వాటా ఇవ్వాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, హెచ్ఎంఎస్ గౌరవాధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. దసరాకు ముందే కార్మికులకు బోనస్‌ను అందజేయాలని కోరారు. ఈ మేరకు హెచ్‌ఎంఎస్ జనరల్ సెక్రెటరీ రియాజ్ అహ్మద్, కార్మికుల కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లో సింగరేణి సీఎండీ బలరాం నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ%ా% అలియాస్ పేర్లతో ఉద్యోగంలో చేరిన నలుగురు కార్మికులను డిస్మిస్ చేయడం దారుణమని అన్నారు. వారికి తిరిగి ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. మెడికల్ బోర్డు వల్ల నష్టపోయిన 54 మంది కార్మికుల వారసుల కోసం రీ-మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. గతంలో మాదిరిగా నెలకు



రెండుసార్లు మెడికల్ బోర్డు సమావేశం నిర్వహించాలని కోరారు. పదో తరగతి పాస్ కాలేదనే సాకుతో పెండింగులో పెట్టిన ఉద్యోగాలను వెంటనే ఇవ్వాలని అన్నారు. ఎలాంటి చదువు లేకున్నా డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కవిత మాట్లాడుతూ%ా% సింగరేణిలో అవినీతి తారాస్థాయికి చేరిందని చెప్పారు. దాన్ని కట్టడి చేయకపోతే సింగరేణి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. సంస్థలోని అవినీతిపై విచారించాలంటూ సీబీఐకి ఫిర్యాదు చేస్తామన్నారు. రాబోయే సింగరేణి ఎన్నికల్లో హెచ్‌ఎమ్ఎస్ జెండా ఎగరబోతోందని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎమ్ఎస్, తెలంగాణ జాగృతి నాయకులు కవితను ఘనంగా సన్మానించారు.

## శుక్రవారం జిల్లా క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

### ఈ సందర్భంగా ఆయన వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.



హాజరైన అధికారులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : సమావేశంలో నూతన అంగన్‌వాడీ భవనాలు (NREGS మరియు PM JANMAN పథకాల కింద), కొత్త గ్రామ పంచాయతీ భవనాలు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్‌లు, పాఠశాలల మరుగుదొడ్లు, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్‌లు,, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు అంశాలపై సంక్షిప్తంగా క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించారు

పిఎం జన్మన్. 25 చిల్డ్రన్ హోమ్, Egs 51 కొత్త అంగన్వాడి కేంద్రాల నిర్మాణాలలో టెండర్ ప్రక్రియ, కొన్ని నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగిందనీ అన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలలో మౌలిక సదుపాయాల ప్రాముఖ్యతను కలెక్టర్ ప్రత్యేకంగా హైలైట్ చేస్తూ, అంగన్‌వాడీ భవనాల్లో మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ వంటి అవసరమైన సౌకర్యాలు తప్పకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రాలలో నిర్మిస్తున్న టాయిలెట్స్ నిర్మాణ పనులు అన్ని అంగన్వాడి కేంద్రాలలో పూర్తయిన వివరాలు, ఇంకా పెండింగ్ లో ఉన్నవివరాలను తెలుసుకొని నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. టాయిలెట్స్ చిన్నారులకు అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని, టెండర్లు కానీ పనులకు టెండర్ల ప్రక్రియ కు చర్యలు గైకోణాలని తెలిపారు అలాగే, కొత్తగా ఏర్పాటు చేయబోయే పిల్లల సంరక్షణ సంస్థలు (Child Care Institutions) పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

నిధుల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. ఈ సమావేశంలో DRDO రవీందర్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంచార్జి అధికారి మిల్క పంచాయతీరాజ్ ఈ ఈ శివరాం,, సి డీ పి ఓలు, ఇంజినీరింగ్ విభాగాల అధికారులు, ఇతర సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## సిఎం పైలెట్ ప్రజావాణి కార్యక్రమం - జిల్లా స్థాయి అప్పీల్స్ పరిశీలన జిల్లా పాలనాధికారి రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన సిఎం పైలెట్ ప్రజావాణి జిల్లా స్థాయి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన అప్పీల్ దరఖాస్తులను జిల్లా పాలనాధికారి రాజర్షి షా స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మండల్ లెవెల్ లో పరిష్కారం కానీ దరఖాస్తులు జిల్లా లెవెల్ లో

పైలెట్ ప్రజావాణి నిర్వహించడం జరిగింది.

ఇందులో నార్నూర్, ఉట్నూర్, జైనథ్, అదిలాబాద్ రూరల్ కు సంబంధించిన 38 మంది అర్జీదారులు తమ అర్జీలతో సమస్యల పరిష్కారానికి కలెక్టర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 3.00 గంటల వరకు కొనసాగింది. ఆయా శాఖలకు, రెవెన్యు కు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి దరఖాస్తుదారుని యొక్క సమస్య ను బట్టి పరిష్కారానికి వారం, పక్షం, నెల రోజులలో దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధిష్ట కాలపరిమితి లోపల పరిష్కారం చూపాలని సంబధిత అధికారులను ఆదేశించారు. దరఖాస్తుదారులతో జిల్లా కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా వివిధ రకాల ఆయా శాఖల అర్జీదారుల దరఖాస్తులు

| | |
|---|---|
| రెవెన్యు | 15 |
| వ్యవసాయ శాఖ. | 11 |
| మిషన్ భగీరథ. | 5 |
| విద్యుత్. | 5 |
| పెన్షన్స్. | 3 |

ఈ పైలెట్ ప్రజావాణి లో ట్రైనీ కలెక్టర్ సలోని, సీఈవో జితేందర్ రెడ్డి, DRDO రవీందర్, సంబధిత అధికారులు, అర్జీదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ టీ షర్టు ఆవిష్కరించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

### సామాజిక సేవ కార్యక్రమాల్లో యువత ముందుంటారు



అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : గుడిహత్నూర్ మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ టీ షర్ట్ లను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ నేరడిగొండలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామాజిక సేవలో యువత ముందుండాలని తన తల్లి జ్ఞాపకార్థం రత్న సాన్వి వెల్ఫేర్ సొసైటీ స్థాపించి వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సత్యరాజ్ ఉపారపు గారిని అభినందించారు. భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రత్న సాన్వి వెల్ఫర్ సొసైటీ ఫౌండర్ సత్యరాజ్ ఉపారపు %దీ=వా% నాయకులు కుడిమేత జంగు, రాహుల్ మదినే తదితరులు ఉన్నారు

## బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వినతిపత్రం అందజేసిన పల్సి బి గ్రామస్తులు




అమృత్ తెలంగాణ తలమడుగు మండలం న్యూస్ తలమడుగు మండలంలోని పల్సి బి తాండ గ్రామస్తులు నెరడిగొండ మండల కేంద్రంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మర్యాద పూర్వకంగా కలిసి పల్సి బి తాండ గ్రామంలో BSNL టవర్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తప్పకుండా ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు

## జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు.



నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



సమావేశంగా హాజరైన జిల్లా అధికారులు

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల పనుల పురోగతిని సమీక్షించిన కలెక్టర్, అంగన్వాడి భవనాలు, పాఠశాలల మరుగుదొడ్లు, ఉపాధి హామీ నిధుల ద్వారా చేపట్టిన పనులపై అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు స్వయంగా పనులను పర్యవేక్షించి, ప్రజలకు ఉపయోగపడేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అభివృద్ధి పనులన్నింటిని సమయానికి పూర్తి చేయడంలో ఎటువంటి అలసత్వం ప్రదర్శించవద్దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, పంచాయతీ రాజ్ ఈఈ చందునాయక్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కప్ విజేతలకు బహుమతులు అందజేసిన గౌరవ బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్





అమృత్ తెలంగాణ బోథ్ నియోజకవర్గం న్యూస్ : నెరడిగొండ మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో గత 3 రోజుల నుంచి జరుగుతున్న ఎమ్మెల్యే కప్ సాఫ్ట్ బాల్ టౌర్నమెంట్ లో విజయం సాధించిన క్రీడాకారులకు ఈరోజు ఆదిలాబాద్ సాఫ్ట్ బాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సొంత డబ్బులతో బహుమతులు మరియు ట్రోఫీ లను అందజేశారు. ఈ సందర్భంగా సాఫ్ట్ బాల్ గర్ల్స్ లో బుగ్గరం విద్యార్థినిలు మొదటి బహుమతి, రెండవ బహుమతిగా నెరడిగొండ విజయం సాధించగా బాయ్స్ లో వచ్చేసి నెరడిగొండ మొదటి బహుమతిగా మరియు రెండవ బహుమతి సాధించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు.

ఓడిన వారు ఎప్పుడూ కూడా నిరాశచెందొద్దని ఒడిపోతేనే అనుభవం తొడవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ, సాఫ్ట్ బాల్ సెక్రటరీ గంగాధర్, బుగ్గరం ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణవేణి, పిడీలు రమణ, అఖిల్, మమత, పిటి గంగమని, నాగరాజు, శ్యామ్, అనిల్, గణేష్, సాయి కిరణ్ తదితరులు ఉన్నారు

## చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి లక్ష్యంతో ముందడుగువేయాలి....

### ప్రముఖ మోటివేషన్ స్పీకర్ వాడేకర్ లక్ష్మణ్.....




మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నిర్మల్ జిల్లా తానూరు, సెప్టెంబర్ 12, అమృత తెలంగాణ ప్రభుత్వ జూనియర్ కాలేజీ మరియు జెడ్ పి ఎస్ ఎస్ హైస్కూల్, తానూరులో మదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమం ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రెయినర్ మరియు ఆనందితా ఫౌండేషన్ చైర్మన్ వడేకర్ లక్ష్మణ్ ఆధ్వర్యంలో జరిగింది. విద్యార్థుల్లో మదక ద్రవ్యాల గురించి అవగాహన కల్పించడం, వాటి దుష్ప్రభావాలను తెలియజేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం. కార్యక్రమంలో వడేకర్ లక్ష్మణ్ మాట్లాడుతూ, "మదక ద్రవ్యాలు యువత జీవితాలను నాశనం చేస్తాయి. వీటి నుండి దూరంగా ఉండి, మంచి లక్ష్యాలను స్థిరంగా పెట్టుకొని చదువులో రాణించాలి," అని విద్యార్థులకు సలహా ఇచ్చారు. ఆనందితా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ రాజశేఖర్, హెడ్ మాస్టర్ సాయిబాబా, ఉపాధ్యాయులు విజయ్, రాజేందర్ మరియు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక సమస్యల గురించి విద్యార్థులకు వివరించబడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, మంచి జీవనశైలిని అవలంబించాలని నిర్ణయించుకున్నారు. స్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు కార్యక్రమ నిర్వహణకు పూర్తి సహకారం అందించారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేసిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్..

### ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం - ఆడే గజేందర్



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేస్తున్న ఆడే గజేందర్

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తుల చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్, శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు బోథ్ మండలనికి చెందిన పద్మావతి ? 55000/-, నేరడిగొండ మండలంలోని తేజాపూర్ గ్రామానికి చెందిన షేక్ హకీమ్ ? 17,500/- మరియు రోల్ మామడ గ్రామానికి చెందిన ఆత్రం కామిని భాయ్ ? 30,000/- రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో వెంట బోథ్ వ్యవసాయ మార్కెట్ ఉపాధ్యకుడు ఆడే వసంత్ రావు, కుమారి PACS చైర్మన్ మందుల రమేష్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు షేక్ వకీల్,

బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు బద్దం పోతారెడ్డి, ఆత్మ డైరెక్టర్ సింగరపు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రాజశేఖర్ రెడ్డి, యండి సద్దాం, కళ్లెం నారాయణ రెడ్డి, మురళి గౌడ్, మౌలానా,గజ్జల అశోక్, జాదవ్ గణేష్ తదితరులున్నారు

## కాంగ్రెస్ పార్టీలో బిజెపి నాయకుల చేరికలు...

### ౦వంత్ ప్రజాపాలన చూసే కాంగ్రెస్ లోకీ.. కుస్లి బిజెపి సీనియర్ నాయకులు.....

నిర్మల్ జిల్లా సెప్టెంబర్ 12 అమృత్ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి, సారథ్యంలో నడుస్తున్న ప్రజాపాలనను చూసి బిజెపి బీఆర్ఎస్ పార్టీల నేతలు కాంగ్రెస్ లో చేరుతున్నారని డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు, అన్నారు. నర్సాపూర్ (జి) మండలం కుస్లి గ్రామానికి చెందిన బీజేపీ సీనియర్ నాయకులు నర్వాడి గణేష్ పటేల్, ఆధ్వర్యంలో బిజెపి నుండి 50 మంది నాయకులు శుక్రవారం కాంగ్రెస్ లో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో చేస్తున్న అభివృద్ధి పనులు ప్రజా సమస్యలను పరిష్కరించే విధానాన్ని చూసి కాంగ్రెస్ లో చేరుతున్నారని తెలిపారు. కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను ప్రభుత్వం అమలు చేయనుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రకరణ్ రెడ్డి, ఉమా మహేశ్వర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్ కుస్లీ మాజీ ఎంపీటీసీ భోజన్న, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## వేములకుర్తి గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12 జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం వేములకుర్తి గ్రామ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ నియెజికవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు శుక్రవారం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అర్చకుల కోసం రెండు ఇందిరమ్మ ఇళ్లు, రత్నాల మడుగు వద్ద భక్తుల కోసం రేకుల షెడ్డు, సీసీ రోడ్డు, రజక సంఘ భవనం, సీఎస్ఐ చర్చి ప్రహరీ గోడ నిర్మాణాలకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నర్సింగరావును గ్రామస్తులు సన్మానించారు.

# ఫ్రైడే డ్రైడే సందర్భంగా పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ కమిషనర్.




అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12: మెట్పల్లి పురపాలక సంఘ పరిధిలోని 20వ వార్డులో ఫ్రైడే డ్రై డే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ టి మోహన్ ఆధ్వర్యంలో ప్రజల ఇంటింటికి వెళ్లి వార్డులలో వాడని కుండీలలో నీరు నిల్వ ఉన్న దానిని గమనించి అట్టి నీరును పారవోసి కుండీలను బోర్ల పెట్టించడం జరిగింది కమిషనర్ మాట్లాడుతూ మీ ఇంటి ఆవరణలో ఇంటి బయట నీరు నిల్వ ఉన్న కుండీల నుండి నీరు తొలగించాలని అందులో నుండిలార్వా తయారై దోమలు వ్యాప్తి చెందుతాయి వార్డులలో తిరిగినప్పుడు నీరునిల్వ ఉన్నా కుండీలను గమనించడం జరిగిందని అందులో లార్వా వ్యాప్తి చెందిందని అట్టి కుండీలలో బోర్ల పెట్టించడం జరిగిందని అన్నారు. ప్రజలు జాగ్రత్త తీసుకొని కుండీలలో నిలువ ఉన్న నీరును తొలగించాలని సీజనల్ వ్యాధుల దృశ్య పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వార్డులలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు,ముజీబ్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# మూతబడిన ఫ్యాక్టరీలు పునః ప్రారంభించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది.

## మీడియా సమావేశంలో, జీవన్ రెడ్డి,జువ్వాడి కృష్ణారావు.

జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12 జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి, జువ్వాడి కృష్ణ రావు తో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వరికి ప్రత్యామ్నాయంగా చెరుకు సాగు చేపట్టారు. నిజాం చెక్కర కర్మాగారం కు అనుగుణంగా చెరుకు సాగు చేపట్టారు. వాణిజ్యపరంగా చెరుకు సాగు రైతులకు లాభసాటి గా ఉండేది. చక్కర ఫ్యాక్టరీ నిర్వహణలో అలసత్వంతో టీడీపీ పాలనలో 51 శాతం ప్రైవేట్ పరం చేశారు. బీ ఆర్ ఎస్ పాలనలో పూర్తిగా మూసి వేశారు. రాజకీయాలకు అతీతంగా చెరుకు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ పై ఉద్యమించామనీ గుర్తు చేశారు. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నిజాం చెక్కర కర్మాగారం రత్నాకర్ రావు ఆద్వర్యంలో కమిటీ వేశారు. ప్రభుత్వపరంగా నిర్వహించాలని నివేదిక సైతం అందజేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజాం చెక్కర కర్మాగారం తెరుచుకుంటుందని భావిస్తే, కర్మాగారమే మూతపడింది. పదేళ్లు బీ ఆర్ ఎస్ పాలనలో చక్కర కర్మాగారం కోసం ఒక్క రూపాయి ఇవ్వలేదు. కాంగ్రెస్ పార్టీ పీసీ సి అధ్యక్షుడిగా మూతపడిన నిజాం చెక్కర కర్మాగారాని రేవంత్ రెడ్డి సందర్శించి, చక్కర కర్మాగారం పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో కమిటీ వేశామన్నారు. శ్రీధర్ బాబు చక్కెర కర్మాగారాలు ముంబోజిపల్లి, బోధన్, నిజాం చక్కర కర్మాగతలను సందర్శించారు. గత పాలకులు చక్కర కర్మాగారాలు ఆస్తులు వివిధ బ్యాంకుల్లో తనఖా పెట్టి అప్పులు తీసుకువచ్చారు. బ్యాంకుల్లో తనఖా పెట్టిన ఆస్తులు విడిపించి, పరిశ్రమల శాఖ మాత్యులు రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క సూచనల తో వన్ టైం సెటిల్మెంట్ కింద 176 కోట్లు చెల్లించి, ఆస్తులు స్వాధీనం చేసుకున్నాం. మారిన కాలానికి అనుగుణంగా బోధన ప్రాంతంలో చక్కర సాగు కు రీతులు అనుకూలంగా లేరు అని, పామాయిల్ సాగు వైపు మొగ్గు చూపుతున్నారని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ప్రాంతంలో మాత్రం చెరుకు సాగుకు రైతులు అనుకూలంగా ఉన్నారు. చెరుకు ఒకసారి సాగు చేస్తే మూడు ఏళ్ళు దిగుబడి వస్తుంది. కామారెడ్డి లోని గాయత్రి ఫ్యాక్టరీ పై ఆధారపడి జగిత్యాల జిల్లాల్లో దాదాపు 1500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న జీవన్ రెడ్డి, జువ్వాడికృష్ణారావు

చక్కర ఫ్యాక్టరీ పునః ప్రారంభానికి 51 శాతం ఉన్న వాటాను స్వాధీనం చేసుకొని, చక్కర కర్మాగారం ప్రారంభించాలి. చక్కర కర్మాగారం పునః ప్రారంభించాలాంటే కనీసం 10 వేల ఎకరాల్లో చెరుకు సాగు చేయాలి. మూతపడిన ఫ్యాక్టరీలు పునః ప్రారంభించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది. పసుపు బోర్డు ఏర్పాటు చేయడం కోసం ఎమ్మెల్యే భూపతి రెడ్డి తన క్యాంపు కార్యాలయం ఇచ్చారు. అన్నారు కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ వేడుకలకు హాజరైన కోరుట్ల ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు...




అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12 కోరుట్ల రూరల్ సర్పరాజ్ పల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మూడు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశ వేడుకలు నిర్వహించారు. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథిగా హాజరై, నూతన ఇంటి యజమానికి

పెద్దన్నలా కొత్త వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం ఉత్తమ ఉపాధ్యాయురాలు గంగామణి కి సన్మానం



ఉపాధ్యాయురాలిని సన్మానిస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12 తమ జ్ఞానాన్ని పంచుతూ ఎందరో విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్ది సమాజాభివృద్ధిలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గుజ్జె గంగాధర్ అన్నారు. శుక్రవారం మండలం లోని వేములకుర్తి గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాల(బండమిది బడి) ఆవరణలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగమణి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా ఎంపికాయి ప్రశంసా పత్రం పొందారు. ఈమేరకు ఎర్పాటు చేసిన సన్మాణ కార్యక్రమంలో గ్రామనాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సమక్షంలో ఉత్తమ ఉపాధ్యాయురాలును శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా పాఠశాలకు చేసిన సేవలను గుర్తించారు. విద్యార్థులు అభివృద్ధి కోసం పాటుపడుతున్న సిబ్బంది తీరును అభినందించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు మిఠాయిల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఎడిపెల్లి గంగారెడ్డి,బిజెపి నాయకులు మాలేపు శ్రీనివాస్, కోటగిరి వెంకటస్వామి,కాంగ్రెస్ నాయకులు పుప్పాల నాగేష్, శివాజీ యూత్ అసోసియేషన్ సభ్యులు గుమ్మల అరవింద్, అప్పని అనిల్ ,చింతం వెంకటేష్ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ ప్రభుత్వ హై స్కూల్ ను సందర్శించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి






జగిత్యాల అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12 జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హై స్కూల్ అధికారులతో సందర్శించిన మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి గాంధీ నగర్ ప్రభుత్వ హై స్కూల్ మొదట 20 లక్షలు తదుపరి 20 లక్షలు మొత్తం 40 లక్షలు రూపాయలు నిధులు మంజూరు ఇచ్చానని తెలిపారు మరో రెండు రూములకు కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు మరుగుదొడ్లకు మరో 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు ఆర్థిక స్తోమత ఉన్నవారు ప్రైవేట్ స్కూల్స్ కి వెళ్తున్నారు ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలంటే ఆంగ్ల మాధ్యంలోకి మార్చాలి అందుకోసమే అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా సక్సెస్ స్కూల్స్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ బోధనను ప్రారంభించడం జరిగింది గాంధీనగర్ దళితులు బలహీన వర్గాలు ఉండే ప్రాంతం ఇక్కడ ముందుగా ప్రైమరీ స్కూల్ కలిసి ఉండే దీని అప్గ్రేడ్ చేసి ప్రైమరీ స్కూల్ కు కావలసిన స్థలాన్ని వెనకాల అందరూ చందాలు వేసుకొని స్థలన సేకరణ చేశారు ముస్లిం అల్ప సంఖ్యాక వర్గాలు ఎక్కువగా ఉండే ప్రాంతం అమీనాబాద్ లో ప్రైమరీ స్కూల్ ప్రారంభం చేశాం జగిత్యాల పట్టణం ఒక ప్రత్యేకత తెలంగాణ రాష్ట్రంలోనే కాదు ఉమ్మడి రాష్ట్రంలో కూడా పట్టణాలలో ప్రభుత్వ పాఠశాలలు అన్ని సొంత భవనాలలో నియమించుకోవడం అరుదు జగిత్యాల పట్టణంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వాటికి కావాల్సిన స్థలాలను సేకరించి కొనుగోలు చేసి సొంత భవనాలలో నెలకొల్పుకున్నాం మౌలిక సదుపాయాలు ప్రధానం బోధకులు కూడా మీకు కావాల్సిన సదుపాయాలు ఉంటే మంచి విద్య బోధన అందింపజేస్తారు టీచింగ్ స్టాఫ్ ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అప్పుడు ఒక 8 స్కూల్స్ ప్రారంభం చేశాం విద్య అనేది ప్రధానం గాంధీనగర్ సంబంధించి ముందస్తుగా 20 లక్షలు మంజూరు పొందాము 20 లక్షల తోని నిర్మాణం చేస్తే రెండు గదులు అవుతాయి అంతకుమించి కావు అంటే నేను స్కూల్ విజిట్ చేసి మీ అందరి సలహాలు సూచనలు తీసుకొని పురాతన శిథిలాస్థితిలో ఉన్న భవనాన్ని తొలగించి ఆ స్థలంలో నిర్మాణం చేస్తే బాగుంటుందని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అనుమతి తీసుకొని ఆ భవనాన్ని తొలగించి 20 లక్షలు సరిపోవు అని ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకుపోయి మరో 20 లక్షలు మంజూరు పొందాం ఇప్పుడు 40 లక్షలు గాంధీనగర్ స్కూల్ కి వచ్చాయి 40 లక్షల తోని నాలుగు రూములు నిర్మాణం చేసుకోవచ్చు సాధ్యమైన తొందరలో 26 జనవరి వరకు పూర్తి చేసుకుని ముందు వెళ్దామని అన్నారు

# ఓబులపూర్ తండాలో హెల్త్ క్యాంప్



మల్లాపూర్ అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12, మల్లాపూర్ లోని ఓబులాపూర్ తండాలో డాక్టర్ వాహిని మేడం నేతృత్వంలో హెల్త్ క్యాంప్ నిర్వ హించడం జరిగింది ఇందులో భాగంగా 59 మందికి చూడడం జరిగింది ,వాటిలో 14మందికి జ్వరంతో ఉన్నవారికి తగిన పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో MLHP రాథోడ్ శ్రీకర్ ,పంచాయితీ కార్యదర్శి హరీష్, ANM కవిత,ఆశాలు పాల్గొన్నారు

# నిబంధనలు పాటించని ఫర్టిలైజర్స్ షాపుల పై చర్యలు తీసుకోవాలి

హుస్నాబాద్ :అమృత్ తెలంగాణ: హుస్నాబాద్ లో ఫర్టిలైజర్స్ షాప్ యాజనులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తూ రైతులను అనేక ఇబ్బందులకు గురించేస్తున్నారని, ప్రభుత్వ నిబంధనలు పాటించని ఫర్టిలైజర్స్ షాప్ ల పై చర్యలు తీసుకోవాలని బి ఆర్ యస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమావేశంలో మాట్లాడుతూ రోజంతా ఎరువుల దుకాణల ముందు క్యూలో నిలబడ్డా ఒక బస్తా కుడా రైతులకు దొరకడం కష్టంగా మారిందన్నారు.యూరియా పంపిణి పై విచారణ జరిపించాలని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం తో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హుస్నాబాద్ లో పర్మెంట్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి నియమించాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు పట్టించు కోకపోవడం వలనే ఎరువుల దుకాణల యాజమానులు ఇష్ట రాజ్యాం నడుస్తున్నట్లు ఉందన్నారు. ఇప్పటి కైన ఉన్నతాధికారులు రైతులు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ పార్టీ నాయకులు మేకల వికాస్ యాదవ్, మాలోతు సత్యం నాయక్ ,భూక్యా కృష్ణ నాయక్, మాలోతు మోహన్ నాయక్ ,మూడవత్ శ్రీనివాస్, తిరుపతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన విద్యాశాఖ క్రీడలు.



అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12: విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ గేమ్స్ మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా ముగిశాయి. అండర్ 14 17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలతోపాటు కబడ్డీ కోకో వాలీబాల్ పోటీలను నిర్వహించగా ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి చంద్రశేఖర్ మెడల్స్ కప్స్ అందించారు. ఇందులో గెలిపించిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు.పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నిర్వాహకులు వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య జ్ఞానేశ్వర్, హరీష్,అల్ రౌండర్ గంగాధర్,లింబగిరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయిని కనుమరుగు చేస్తాం.

627 గంజాయి మొక్కలు స్వాధీనం.
గుడిహత్నూర్ మండలం తోషం గ్రామ శివారులో గంజాయి మొక్కలు పండిస్తున్న తండ్రి, ఇద్దరు కొడుకులు.
రెండు కేసులు నమోదు, ఒకరీ అరెస్ట్, ఇద్దరు పరారీ.
బహిరంగ మార్కెట్లో పట్టుకున్న గంజాయి విలువ 62.7 లక్షలు
సిసిఎస్, ఇచ్చోడా సర్కిల్ పోలీసుల స్పెషల్ ఆపరేషన్.
ప్రభుత్వ పథకాలు రాకుండా సిఫార్సు,
గంజాయి పై సమాచారం అందించిన వారికి రివార్డులు,
సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయి
వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

నిందితుల వివరాలు
A1) మర్సుకోల దేవరావు (55) s/o నాగు, తోషం గ్రామం.(అరెస్ట్)
A2) మర్సుకోల జగన్ s/o మర్సుకోల దేవరావు(పరారీ)
A3) మర్సుకోల నగేష్ s/o మర్సుకోల దేవరావు(పరారీ)





అమృత్ తెలంగాణ అదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో గంజాయిని పూర్తిగా రూపుమాపే దిశగా జిల్లా పోలీస్ యంత్రాంగం అహర్నిశలు కష్టపడుతుందని, జిల్లాలో గంజాయి పండించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ చట్టప్రకారం చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు., జిల్లాను గంజాయి రహిత జిల్లాగా నిర్మించడం జరుగుతుందని దానికి ప్రజల ప్రతి ఒకరి సహకారం తప్పనిసరి అని జిల్లా ఎస్పీ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం గుడియాత్నూర్ పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, గురువారం స్థానిక గుడిహత్నూర్ మండలం తోషం గ్రామ శివారులో తోషం గ్రామస్తులైన నిందితులు తమ పంటచేళ్లలో 627 (2-3%టవవ్ ష్ట్రవఅస్త్రష్ట్ర%) ఉన్న గంజాయి మొక్కలను పండిస్తుండగా సిసిఎస్ మరియు ఇచ్చోడ సర్కిల్ పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో గంజాయి పండించడం జరిగిందని, వీరిపై గాంజాయ్ చట్టం ఎన్ డి పి ఎస్ ప్రకారం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్లో రెండు కేసులు నమోదు అయినట్లు తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు ఎన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పెడచెవిన పెడుతూ ఇలాంటి గంజాయి మొక్కల పెంపకం చేస్తున్న వారిపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. వీరికి ప్రభుత్వం పథకాలు రాకుండా సిఫార్సు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందులో మొదటి నిందితుడు దేవరావును అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని మిగిలిన ఇద్దరిని పట్టుకోవడంలో ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి అన్వేషించడం జరుగుతుందని తెలిపారు. గంజాయి యువత భవిష్యత్తును, జీవితాలను నాశనం చేస్తుందని, గంజాయి వల్ల కలుగు అనర్ధాలు ఎన్నో ఉన్నాయని, గాంజాయ్ సేవించడం, వర్తకం చేయడం, రవాణా చేయడం, పండించడం లాంటివి చేయకూడదని, ఉల్లంఘించిన వారిపై కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని హెచ్చరించారు. పట్టుకున్న గంజాయి మొక్కల విలువ దాదాపు బహిరంగ మార్కెట్లో 62 లక్షల 70 వేల రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. ఒక్కొక్క మొక్క పదివేల చొప్పున బహిరంగ మార్కెట్లో విక్రయించడం జరుగుతుందని గంజాయి పండించడం పట్ల, మాదకద్రవ్యాల పట్ల జిల్లా పోలీసు యంత్రాంగం అప్రమత్తతతో ఉంటూ గంజాయిని జిల్లా నుండి తరిమి వేయడం లక్ష్యంగా విధులను నిర్వర్తిస్తుందని తెలిపారు. ప్రజలందరికీ జిల్లా ఎస్పీ సూచనలు ఇస్తూ గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న 8712659973 నంబర్ కి వాట్సాప్ ద్వారా సమాచారం అందించవచ్చని సమాచారం జిల్లా ఎస్పీ గారికి నేరుగా అందించబడుతుందని తెలిపారు. గంజాయి పై సమాచారం అందించిన వారికి ప్రత్యేకంగా రివార్డులను అందజేయడం జరుగుతుందని సమాచారం తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఇప్పటివరకు ఈ సంవత్సరం జిల్లాలో 120 గంజాయి కేసులు నమోదు కాగా అందులో 40 కిలోల వరకు ఎండు గంజాయి, 600 గంజాయి మొక్కలు స్వాధీనం చేసుకున్నట్లు, ఈ కేసులలో 240 మంది వరకు నిందితులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ పి చంద్రశేఖర్, ఇచ్చోడా సీఐ బండారి రాజు, ఎస్ఐ శ్రీకాంత్ సిబ్బంది, సిసిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మెట్టుపల్లి లో పరామర్శించిన కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి శ్రీ జువ్వాడి నర్సింగ్ రావు



మెట్ పల్లి అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 22 ఇటీవల ఇబ్రహీంపట్నం మండలం లోని బర్ధిపూర్ గ్రామం లో ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ గురైన గాయపడిన మెట్టుపల్లి పట్టణం చెందిన హరీష్ ను పరామర్శించిన శ్రీ నర్సింగ్ రావు గాయపడిన హరీష్ కు ఆర్థిక సహాయం అందించారు అలాగే ప్రభుత్వం తరుపున అన్నివిధలా ఆదుకొని విద్యుత్ శాఖ తరుపున కుటుంబం కు


అన్ని విదల సహాయం అందిస్తాను అని హామీ ఇచ్చిన శ్రీ జువ్వాడి నర్సింగ్ రావు. మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్ కాంగ్రెస్ నాయకులు వెంట ఉన్నారు

# జిల్లా స్థాయి గేమ్స్ కు ఎంపికైన గోదురు విద్యార్థులు.

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ సెప్టెంబర్ 12 జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఎస్ జిఎఫ్ గేమ్స్ ఇబ్రహీంపట్నం మండలంలో నిర్వహించారు ఈ పోటీలో గోదురు గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు గెలుపొంది జిల్లా స్థాయి గేమ్స్ కు ఎంపికైనట్టు మండల విద్యాధికారి బండారి మధు తెలిపారు, విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో రాణిస్తున్నారని పాఠశాల పూర్వ విద్యార్థులు,గ్రామ ప్రజలు పిల్లల్ని అభినందించారు, విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందానికి ధన్యవాదాలు తెలిపారు




# టాప్ తీసేస్తూ ఫొటోకు ఫోజులిచ్చిన పాయల్



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు వింటే చాలు కుర్రకారు గుండెల్లో హీటు పడుతుంది. ఆర్ఎక్స్ 100 చిత్రంతో తెలుగు సినీ ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత కూడా పలు సినిమాల్లో నటించి మెప్పించింది. కానీ అనుకున్న స్థాయిలో హిట్టు కొట్టలేకపోయింది. 2017లో పంజాబీ చిత్రం చన్నా మెరెయాతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఈ హాట్ బ్యూటీ సోషల్ మీడియా వేదికల్లో చాలా యాక్టివ్ గా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన సినిమాలకు సంబంధించిన విషయాలతో పాటు తన హాట్ హాట్ ఫొటోలను నెట్టింట పెడుతుంటుంది. తాజాగా ఇన్ స్టా వేదికగా ఓ ఫొటో షేర్ చేసింది. అందులో పాయల్ రాజ్ పుత్.. తన టాప్ ను విప్పేస్తూ ఫొటోకు ఫోజులు ఇచ్చింది. అందులో వైట్ కలర్ నెట్టెడ్ టాప్ ఉండగా.. లోపల బ్రా ఉంది. జీన్స్ విత్ బ్రాలో తన ఎద అందాలను పైకెత్తి మరీ చూపిస్తోందీ క్యూట్ బ్యూటీ. సైడ్ లుక్ లో గట్టిగా నవ్వుతూ తల పైకెత్తి... టాప్ విప్పేస్తూ... అందాలు ఆరబోసింది. ఈ ఫొటో చూసిన అభిమానులు పెద్ద ఎత్తున కామెంట్లు చేస్తున్నారు. ఫొటో షేర్ చేసిన అరగంట లోపే వేలల్లో లైకులు వందల్లో కామెంట్లు వచ్చాయి. పాయల్ రాజ్ పుత్ కు ఒక్క ఇన్ స్టాలోనే 4.1 మిలియన్ల ఫాలోవర్లు ఉన్నారు. ఇప్పటి వరకు ఈ హాట్ బ్యూటీ 2 వేల 570 పోస్టులను షేర్ చేసింది.

# డబుల్ హ్యాట్రిక్ ఒక్క అడుగు దూరంలో నాని!

దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. నిర్మాతగా నేచురల్ స్టార్ నాని సక్సెస్ గురించి చెప్పాల్సిన పనిలేదు. వాల్ పోస్టర్ సంస్థ ను స్థాపించినప్పటి నుంచి నేటి వరకూ ఒక్క ఫ్లాప్ కూడా చూడలేదు. తొలిసారి డీఫర్ దోపీడి సినిమాకు నాని నిర్మాణ రంగంలోకి అడుగు పెట్టాడు. ఆ సినిమాకు సమర్పకుడిగా వ్యవహరించాడు. ఆ సినిమా మంచి విజయం సాధించింది. అటుపై ఐదేళ్ల గ్యాప్ అనంతరం వాల్ పోస్టర్ పై అ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మించాడు కంటెంట్ బేస్డ్ చిత్రానికి మంచి పేరొచ్చింది. కమర్శియల్ గా భారీ లాభాలు తీసుకురాలేదని గానీ నిర్మాతగా మాత్రం నానికి ఎనలేని గుర్తింపును తీసుకొచ్చింది. అదే సినిమాతో ప్రశాంత్ వర్మ అనే ట్యాలెంట్ కుర్రాడు బయటకు రాగలిగాడు. అటుపై హిట్ ది ఫస్ట్ కేసు అంటే బ్లాక్ బస్టర్ అందుకు న్నాడు. వాల్ పోస్టర్ సంస్తకు ఈ సినిమా మంచి లాభాలు తెచ్చి పెట్టింది. దీంతో ఆ ఫ్రాంచైజీని కొనసాగించి ఓ బ్రాండ్ లా మార్చేసాడు. మూడేళ్ల క్రితం రిలీజ్ అయిన హిట్ ది సెకెండ్ కేస్ కూడా మంచి విజయం సాధించడంతో భారీ లాభా లొచ్చాయి. ఇటీవల రిలీజ్ అయిన కోర్టు కూడా భారీ విజయం సాధించింది. వాల్ పోస్టర్ సంస్థలో ఇదే భారీ వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా రికార్డు కూడా సృష్టించింది.



ప్రస్తుతం నాని హిట్ థర్డ్ కేసు లో హీరోగా నటిస్తూనే నిర్మాతగానూ పని చేస్తున్నాడు. దీంతో నాని నిర్మాతగా డబుల్ హ్యాట్రిక్ నమోదు చేయడానికి ఒక్క అడుగు దూరంలో ఉన్నాడు. హిట్ ది థర్డ్ కేస్ కూడా విజయం సాధిస్తే నిర్మాతగా నాని ఖాతాలో డబుల్ హ్యాట్రిక్ నమోదవుతుంది. హీరోగా సక్సెస్ ఫుల్ కెరీర్ ని చూస్తోన్న నాని ఖాతాలో ఇదో కొత్త రికార్డు అవుతుంది. మీడియం రేంజ్ హీరోల్లో ఇలాంటి అటెంప్ట్ లు ఎవరూ చేయలేదు. స్టార్ హీరోల్లో కూడా ఇలా సక్సెస్ అయింది ఎవరూ లేరు. ఆ రకంగా నేచురల్ స్టార్ ఈ సినిమాల మద్యలోనే మీట్ క్యూట్ సిరీస్ ను కూడా నిర్మించాడు. అయితే అది ఓటీటీ రిలీజ్ గానే పరిగణించాలి.

# సగం వయసు హీరోయిన్‌తో.. భుజం తడుముకున్న హీరో!

సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సికందర్ స్టార్లు సల్మాన్- రష్మిక జంట మధ్య వయసు తేడా గురించి చాలా చర్చ సాగుతోంది. సల్మాన్ వయసు 59 సంవత్సరాలు.. రష్మిక వయసు 28 సంవత్సరాలు.. సగం కంటే ఎక్కువ వయసు తేడా ఉంది. పరిశ్రమలో ప్రస్తుతం ఇది చర్చనీయాంశమైంది. అయితే దీనిని విశ్వనటుడు కమల్ హాసన్ తోసి పుచ్చారు. హీరోయిన్‌కి ఎటువంటి సమస్య లేకపోతే.. హీరోయిన్ తల్లి లేదా తండ్రికి ఎటువంటి సమస్య లేకపోతే, మీకు ఏంటి సమస్య? ఆమె (రష్మిక) వివాహం చేసుకుని ఒక కుమార్తెను కన్నప్పుడు, ఆమె పెద్ద స్టార్ అయినప్పుడు, మేము కూడా (కలిసి) పని చేస్తాము. మేము తప్పనిసరిగా ఆమె తల్లి అనుమతి పొందుతాము.. అని అన్నారు. 60లు 70లలో ఉన్న మన సూపర్‌స్టార్‌లను రెగ్యులర్‌గా అడిగే ప్రశ్న కమల్ హాసన్ కి ఎదురైంది. కమల్ హాసన్ ని చాలా కాలం క్రితమే జాతీయ మీడియా వయసు వ్యత్యాసం గురించి ప్రశ్నించింది. నిజానికి 50 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న నటులు దక్షిణాది సినిమాల్లో హీరోగా కొనసాగుతున్నారా? అని ప్రశ్నించగా, హాలీవుడ్ స్టార్ల వయసు గురించి ప్రస్థావించారు. క్లింట్ ఈస్ట్‌వుడ్, చార్లెస్ బ్రాన్సన్, క్యారీ గ్రాంట్, అమితాబ్ బచ్చన్ లను ఉదాహరణలుగా చూపించారు. నిజానికి దిలీప్ (కుమార్) సాబ్ తన 40ల మధ్యలో ఉన్నప్పుడు రామ్ ఔర్ శ్యామ్



పాత్రను పోషించారు. కాబట్టి మనం ప్రయాణించగలిగినంత వరకు వెళ్లాలి! అని కమల్ హాసన్ అన్నారు. నేను చేయగలిగేది 50లలో ఉన్నప్పుడు కాలేజ్ విద్యార్థి పాత్రను పోషించనని అన్నారు. ఒక్క అడుగు దూరంలో నాని! సగం వయసున్న హీరోయిన్లతో ప్రేమలో పడితే ఎలా? అని ప్రశ్నించగా, నిజ జీవితంలోను నేను ఇలా చేయగలను. అది అంత కష్టం కాదు. కళ జీవితాన్ని అనుకరిస్తుంటే అది చాలా సాధ్యమే. ఒనాసిస్ (నటుడు) తన వయసులో సగం ఉన్న అమ్మాయిని వివాహం చేసుకోలేదా? అని ప్రశ్నించారు. తనకు 60 వచ్చినా తన పాత్రలు వయసుకు తగ్గట్టే తీర్చిదిద్దారని తెలిపారు. చాలా చిన్నవాడిగా నటించడం లేదని, చిన్న వయసు నటీమణులతో నటించడానికి అభ్యంతరం లేదని అన్నారు.






# ఎద సోకులతో కాక పుట్టిస్తున్న కేతిక

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com